


MOTIVATION

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 112 | శనివారం 27 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

ఏపీలో 23వేల ఎకరాల్లో

## ఇండస్ట్రియల్ పార్క్

**అనంతపురం- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో

..మిగతా 2లో



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**- మంత్రి శ్రీధర్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్‌ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం అర్హులైన 300మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు.

..మిగతా 2లో

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- యంత్రాంగ అప్రమత్తం
- సీఎం కీలక ఆదేశాలు
- ఏపీకీ హెచ్చరికలు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్



# కుండపోత

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** హైదరాబాద్ లోగురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజామున ఎడ తెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, మణికొండ, కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. పలు చోట్ల రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతం కావడంతో తెలంగాణలో కూడా మూడు రోజులపాటు వర్షాలు కురవనున్నాయి. శుక్రవారం వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురవనున్నాయి. సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### సీఎం కీలక ఆదేశాలు

**తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులను నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. అవసరమైతే లోత ట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రా లకు తరలించాలని స్పష్టం చేశారు. కాగా.. హైదరాబాద్లో గురువారం అర్ధరాత్రి నుంచి వర్షం దంచికొడుతోంది.**

### ఏపీకీ హెచ్చరికలు

**- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్**

ఏపీ, తెలంగాణకు వాయుగుండం ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడి.. 27వ తేదీన దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాన్ని దాటే అవకాశముందని అంచనా వేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది.



కాళేశ్వరంపై కొనసాగుతున్న

## సిబిఐ విచారణ

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సిబిఐ అధి కారులు గురువారం ప్రాథమిక విచారణ ప్రారం భించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై సిబిఐ అధికారులు గురువారం ప్రాథమిక పరిశీలన చేసినట్టు అధికారవర్గాల సమాచారం. ఎన్‌డిఎస్‌ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) నివేదిక ఆధారంగా సిబిఐ అధికారులు ప్రాథమిక ద ర్యాప్తు చేస్తున్నారు. సిబిఐ విచారణలో భాగంగా మాజీ సిఎం కెసిఆర్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగేషన్, ఫైనాన్స్ మంత్రులుగా పని చేసిన తన్నీరు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను సిబిఐ అధికారులు విచారించే అవకాశాలు ఉన్నాయి.

..మిగతా 2లో

ముత్యపుపందిరి వాహనంపై

## మలయప్ప



**తిరుమల- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

..మిగతా 2లో



## అఖండ ఆన్ ఫైర్

**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు.

..మిగతా 2లో

## మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

**విజయవాడ-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు. శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు.

..మిగతా 2లో



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




ఏపీకి క్యూ కడుతున్న

## ఐటీ సంస్థలు

**విశాఖపట్టణం - సూర్యవాస్తవం, సెప్టెంబర్ 26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.

..మిగతా 2లో

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి)

నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం.రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు.టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపిం చారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అఖండ ఆన్ ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నాసూటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు.అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటునారు.

# కొత్తగా కారవాన్ పార్క్

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

(మొదటిపేజీ తరువాయి)

ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు.ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికోసం ఏపీఐఐసీ వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం కూడా రూ.2 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. భూమి సేకరణ బాధ్యతను ఏపీఐఐసీకి అప్పగించారు. ఒక్కో ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు పరిహారం చెల్లించాలని అనుకుంటున్నారు. భూముల ధరలు ఆ ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనను ఏపీఐఐసీకి పంపారు. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ మొదలు కానుంది.

# కాళేశ్వరంపై కొనసాగుతున్న సిబిఐ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని రాష్ట్ర ప్రభు త్వం తీవ్రంగా పరిగణించింది.ఈ క్రమం లో ఈ కేసుకు సంబంధించిన ప్రాథమిక వివరాలను సిబిఐ సేకరిస్తోంది. కేసుకు విచారణ అర్హత ఉందో, లేదో తేల్చేందుకు సిబిఐ అధికారులు రికార్డులను పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ప్రాథమిక విచారణ అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సిబిఐ విచారణ ప్రారంభించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే దీనిపై విచారణ జరిపిన పీసీ ఘోష్ కమిషన్ కమిషన్ దీనిపై సమగ్ర విచారణకు సిబిఐకి కానీ, సిబిసిఐడిని కానీ అప్పగించాలని సిఫారసు చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వీయ నిర్ణయాలే కారణమని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కాళేశ్వరం కమిషన్ ఎదుట చెప్పిన విషయం తెలిసిందే.

# ముత్యపుపందిరి వాహనంపై మలయప్ప

(మొదటిపేజీ తరువాయి)



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

(మొదటిపేజీ తరువాయి)

తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

# ఓజీ యూనివర్స్‌లో ప్రభాస్

**హైదరాబాద్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26:** భారీ అంచనాల మధ్య ఓజీ ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో తోనే పాజిటివ్ టాక్ ను సంపాదించుకుంది. పవన్ కళ్యాణ్ అభిమానులు అతని నుంచి ఏదైతే కోరుకున్నారో అంతకు మించిన పవర్ ప్యాక్ పర్ఫామెన్స్ తో ఈ సినిమా రావడం సక్సెస్ టాక్ తెచ్చుకోవడం చకచకా జరిగిపోయాయి. మేజర్ సిటీస్ లో నిజానికి నిన్న రాత్రి నుంచి ఈ సినిమా ప్రీమియర్స్ వేస్తున్నారు?మొదటి ప్రీమియర్ తోనే సక్సెస్ ఫుల్ టాక్ వచ్చింది. దసర పండక్కి మరో వారం రోజుల సమయం ఉన్నప్పటికి ఓజీ మూవీ ఈ రోజు రిలీజ్ అయింది. కాబట్టి ఈ రోజే అసలైన దసర అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు థియేటర్ల ముందు రచ్చ రచ్చ చేస్తున్నారు? ఇక ఈ సినిమా దర్శకుడు సుజీత్ మూవీ రిలీజైన సందర్భంగా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సుజీత్ ని ఉద్దేశిస్తూ ఒక రిపోర్టర్ ఓజీ మూవీని సాహో సినిమాతో కనెక్ట్ చేశారు కదా! మరి పవన్ కళ్యాణ్ ? ప్రభాస్ కాంబినేషన్లో యూనివర్స్ వస్తోందా? అని అడగగా దానికి దానికి సుజీత్ స్పందిస్తూ ప్రభాస్ అన్న నాకు చాలా మంచి స్నేహితుడు? అతనితో సాహో సినిమా చేసినప్పుడు డైరెక్టర్ గా నేనేం చెప్తే అది తూచా తప్పకుండా ఫాలో అవుతూ నాకు బాగా సపోర్ట్ చేశాడు. కాబట్టే 'సాహో' సినిమాను ఆ రేంజ్ లో తీయగలిగాను. ఇక పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేయడం అనేది నా చిన్నప్పటి కల?'జానీ' సినిమా నా ఫేవరెట్ మూవీ..ఆ మూవీ చూసిన ప్రతి సారి ఒక్కసారి పవన్ కళ్యాణ్ గారిని కలిస్తే బాగుండు అన్నుకునేవాన్ని.. కానీ ఇప్పుడు ఏకంగా ఆయనతో సినిమా చేసే అవకాశం వచ్చింది. గబ్బర్ సింగ్ సినిమా సమయంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్ గా థియేటర్లో రచ్చ రచ్చ చేసిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాంటి ఒక అభిమానిని అయిన నాకు పవన్ కళ్యాణ్ తో సినిమా చేసే అదృష్టం రావడం అనేది నిజంగా చాలా గొప్ప విషయంఅలాగే మా సినిమాకి పాజిటివ్ టాక్ రావడం కూడా శుభపరిణామం అంటూ ఆయన మాట్లాడాడు? పవన్ కళ్యాణ్, ప్రభాస్ లను కలుపుతూ యూనివర్స్ చేస్తానా? లేదా అనే విషయాలను తొందర్లోనే తెలియజేస్తానని చెప్పాడు. ప్రస్తుతం ఓజీ సినిమా సక్సెస్ ని ఎంజాయ్ చేస్తున్నానంటూ ఆయన చాలా సంతోషంగా చెప్పారు?జానీ, తమ్ముడు రిఫరెన్స్ ని వాడుతూ పాటలను రీమిక్స్ ఎందుకు చేశారు అని అడగగా సుజీత్ మాట్లాడుతూ జానీ సినిమా అంటే నాకిష్టం.. అందుకే ఆ మూవీ రిఫరెన్స్ తో ఏదైనా ఒకటి చేయాలని ఆలోచిస్తే సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిన తర్వాత జానీ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ని అలాగే తమ్ముడు సినిమాలోని 'ట్రావెలింగ్ సోల్జర్' సాంగ్ ని సెట్ చేశాను. సినిమా ఫ్లో ను చెడగొట్టకుండా అవి చాలా బాగా కుదిరాయి. సీన్ ఇంటెన్సుని చెడగొట్టకుండా అద్భుతంగా రావడం దానికి థియేటర్లో ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటం చూస్తుంటే నిజంగా చాలా సంతోషంగా ఉందని చెప్పాడు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.400 నుండి 599 ఎస్ ఎఫ్ ఫ్టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఒక ఇల్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోటామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచించారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.

అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లోట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది. హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?రఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది. ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రిమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు. ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ?1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం. ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్?500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4 అంటీ?డ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్‌ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీ?డ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్?2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్ ) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి. ట్రంప్ హెచ్?1బీ మార్పు భారత?అమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది. టాటా రద్దు, టెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక. దీర్ఘకాలంలో, భారత్ స్వయం సమద్ధి ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది, ట్రంప్ పునరాలోచనలకు దారి తీస్తుంది.

# చిరంజీవి వర్సెస్ బాలకృష్ణ



విజయవాడ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నందమూరి బాలకృష్ణ అవకాశం ఇచ్చారా? లేకుంటే మెగాస్టార్ చిరంజీవి అప్పటి ఘటనపై క్లారిటీ ఇచ్చారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని అవకాశంగా తీసుకుందా? టిడిపి, జనసేన మధ్య విద్వేషం రెచ్చగొడుతోందా? కాపు, కమ్మ సామాజిక వర్గం మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అసెం బ్లీలో బాలకృష్ణ ప్రసంగంపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. కేవలం తన ప్రస్తావన తీసుకొచ్చి నందుకు మాత్రమే తాను స్పందించినట్లు చెప్పారు. తన సినిమాలతో పాటు ఇతరుల సినిమాల టిక్కెట్లు విషయంలో కూడా తాను మాట్లాడిన విషయాన్ని ప్రస్తావించారు. చిరంజీవి స్పందించిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నాలు చేసింది. సహజంగానే మెగా ఫ్యామిలీ, నందమూరి కుటుంబాల మధ్య సినీ ఆధిపత్యం అనేది సహజం. దశాబ్దాలుగా అభిమానులు విడిపోతూ వచ్చారు. కానీ అనూహ్య పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్.. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్న క్రమంలో రెండు కుటుంబాల మధ్య స్నేహం పెరిగింది. అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ శాసనసభలో ఆ వ్యాఖ్యలు చేయడం.. చిరంజీవి స్పందించడంతో తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతోంది. ప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది అన్నది బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్య. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రభాస్, మహేష్ బాబు, రాజమౌళి లాంటి వారిని పిలిచి జగన్మోహన్ రెడ్డి అవమానించారని.. అపాయింట్మెంట్ ఇచ్చి.. చాలా దూరం నడిపించారని.. ముందుగా సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో మాట్లాడాలని సూచించారని.. టిక్కెట్ల ధర పెంపు కోసం అప్పట్లో చాలా అవమానించారని కామినేని అన్నారు. దీనిపై బాలకృష్ణ స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో కాదు.. ఇప్పుడు కూడా తనకు అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు. అంతేతప్ప మెగాస్టార్ చిరంజీవి ప్రస్తావన ప్రత్యేకంగా తీసుకురాలేదు. అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తే.. అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి కలిసేందుకు తనను పిలిచారని.. తాను రానని చెప్పానని.. ఆ సైకోను కలవడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు బాలకృష్ణ. వెళ్లిన వారికి అవమానం జరిగిందని చెబుతూనే.. తనకు ఇటీవల ఫిలిం ఛాంబర్ వారు సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు పిలిచారని.. ఓ జాబితా తయారు చేశారని.. ఆ జాబితాలో తొమ్మిదో పేరుగా చేర్చి తనను తీవ్రంగా అవమానించారని గుర్తు చేశారు బాలకృష్ణ. తాను ఇదే విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను ఫోన్ చేసి అడిగానని కూడా చెప్పుకొచ్చారు. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చేసరికి.. ఆయన స్పందించారు. అప్పట్లో సినీ పరిశ్రమకు అవసరమైన విన్నపాలు చేసేందుకు జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు నిర్ణయించామని.. అపాయింట్మెంట్ కోరితే.. కరోనా నిబంధనలతో కొద్దిమంది మాత్రమే రావాలని కోరారని.. అందుకే ఆ కొద్ది మందితో వెళ్లి కలిసామని క్లారిటీ ఇచ్చారు. ఎప్పుడైతే చిరంజీవి ఆ ప్రకటన చేశారో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూసింది. అప్పట్లో చిరంజీవి చేతులు జోడిస్తూ జగన్మోహన్ రెడ్డికి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలను లీక్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అది 2024 ఎన్నికల్లో కూడా ప్రభావం చూపింది. పవన్ కళ్యాణ్ సైతం దీనిని చాలా సందర్భాల్లో ఖండించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి గల మెగాస్టార్ చిరంజీవితో దండం పెట్టించుకున్న కుసంస్కారి జగన్ అంటూ చాలా సందర్భాల్లో డైరెక్ట్ గా మాట్లాడారు.. పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ మైత్రి ఉంటుందని ప్రకటన చేశారు. మరోవైపు కాపు, కమ్మ సామాజిక వర్గం రెండు కలిసి పని చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నం కావాలి. రెండు కులాల మధ్య కుంపట్లు రేపాలి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిలో ఉంది. కానీ దీనికి విరుగుడుగా పవన్ కళ్యాణ్ చర్యలు తప్పకుండా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఈడీ చేతికి సృష్టి కేసు

హైదరాబాద్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది. అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్‌ట్యూబ్ సెంటర్‌పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయట పెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి. సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్దఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ అధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు. సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదేకాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్‌చేసి వారిద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసేవారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసు కొని.. పిల్లలు ఇస్తామనిచెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం. ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబడులుగా పెట్టారు? ఆమెకు బినామీలుగా వ్యవహరించిన వ్యక్తులు ఎవరు అనే కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ జరుపుతున్నారు. మొత్తంగా చూస్తే సృష్టి వ్యవహారం సాదాసీదా కేసు కాదని.. ఇందులో అనేక సంచలన విషయాలు ముడిపడి ఉన్నాయని తెలుస్తోంది.

# కేసీఆర్‌ను కడిగి పారేసిన కాగ్



హైదరాబాద్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్ల తెలంగాణ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా పని చేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతు బంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం. కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి. కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశారు. తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి. కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు. కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
డిప్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

### ఒకరికి తీవ్ర గాయాలు



నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: నాయుడుపేట ఎల్.ఏ.సాగరం సమీపంలో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న కంటైనర్ లారీను వెనుకనుంచి వేగంగా వచ్చిన మోటార్ సైకిల్ ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న అగ్రహారపేటకు చెందిన కిరణ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో కిరణ్ తలకు గాయమై, ముక్కు నుండి తీవ్ర రక్తస్రావం జరిగింది. పొట్టకు కూడా గాయాలు కావడంతో అక్కడికక్కడే రక్తం చిందింది. ప్రమాదాన్ని గమనించిన తోటి స్నేహితులు, స్థానికులు అతన్ని బయటకు తీసి సహాయం అందించారు.తరువాత వెంటనే నాయుడుపేట లో ఓ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్ టాక్స్ చెల్లించని బస్సులకు జరిమానా



డోన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: అమకుతాడు టోల్ ప్లాజా వద్ద జరిపిన సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం నాడు బెంగళూరు నుండి హైదరాబాద్ వెళుతున్న హర్యాన రాష్ట్రానికి చెందిన నార్థన్ ట్రావెల్స్ బస్సు హెచ్ ఆర్ 38 ఏ బి 0066 , బెంగళూరు నుండి రాయపూర్ వెళ్తున్న నవీన్ ట్రావెల్స్ బస్సు సీ జి 07సీ 8100 లను తనిఖీ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకి కట్టవలసిన రోడ్ టాక్స్ చెల్లించని రెండు బస్సులకు గాను రూ. 8,74,600 జరిమానా విధించారు.ఈ తనిఖీలలో నంద్యాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రరావు , డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## గుత్తిలోని 11వ వార్డు అంగన్వాడీ సెంటర్ తనిఖీ



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: గుత్తి మున్సిపాలిటీ యందు అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణలో భాగంగా 11వ వార్డు అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేసిన మున్సి పల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా ఈ తనిఖీలో భాగంగా సెం టర్ యందు గల పిల్లల హాజరు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్ ప్రకారం పిల్ల లకు పౌష్టికాహారం అందుతున్న వివరాలు, పిల్లలు వయసుగు త గ్గట్టు బరువు,ఎత్తు పెరుగుతున్న మిషన్ నుండి రాయబడిన వివరాల రిజిస్టర్,పిల్లలకు టీకాలు వేయుస్తున్న సమాచారం వంటి వివరాలు పరిశీలించారు.సెంటర్ కు సంభందించిన అంగన్వాడీ టీచర్ జయలక్ష్మికి సూచనలుగా ప్రభుత్వం నుండి పిల్లలకు అందించే పౌష్టికాహారం ను సక్రమంగా అందజేసి పిల్లల హుమ్యూనిటీ ఎదు గుదలకు భాధ్యతగా పనిచేయాలని సూచించారు.అనంతరం సెం టర్ చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. కార్య క్రమంలో ఏ.ఈ లు గోవిందప్ప, హరికిరన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన రికార్డులు లేని వాహనాలకు జరిమానా



నంబులపూలకుంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్26: మండల కేంద్రంలో పలు వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఆకస్మిక దాడులు నిర్వహించి చలానాలు వేశారు. సరైన రికార్డులు, లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఏడు వాహనాలపై రూ. 76,500/- జరిమానా విధించారు. స్కూటర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, కార్ డ్రైవర్ ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని అలాగే రికార్డులు సకాలంలో టాక్సు రెన్యువల్ చేసుకోవాలని లేనిపక్షంలో వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.

## మలసముద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: గోరంట్ల మండలం లోని మలసముద్రం పంచాయతీ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారథి మరియు రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మలసముద్రం పంచాయతీ లో గల జక్కసముద్రం గ్రామం లో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మల సముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి, ఉపసర్పంచ్ స్టోర్ డీలర్ కమలాకర్ రెడ్డి మరియు మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోని అన్ని అంశాలు

# పురోగతిలో ముందుండాలి

**బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి ● జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**





పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: అంగన్వాడి కేంద్రాలలో జరిగే అన్ని పురోగతిని చూపి జిల్లాను ముందంజలో ఉండేలా ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు, శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ యొక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళాభి వృద్ధి సంక్షేమ శాఖ యొక్క ప్రగతిని కలెక్టర్ కు వివరించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఉన్న అన్ని అంశాల పురోగతిలో ముందుండాలని,ప్రగతిని చూపాలని అన్నారు, బాధ్యతగా పనిచేయాలని కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సిడిపిఓ లకుసూపర్వైజర్లకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చు పిల్లలకు చదువు చెప్పి సమయానికి ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని అన్నారు. పౌష్టిక ఆహారం సరఫరాలో ఏవైనా నోట్లు పాట్లు ఉంటే వెంటనే సరి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలపై సిడిపిఓలు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో నీటి వసతిని కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పర్యవేక్షించాలని అన్నారు. అవ్వ అంగన్వాడి కేంద్రాలలో ఉద్యాన మొక్కలను నాటి పెంచాలని పిల్లలకు మంచి కూరగాయల కూరలను పంపిణీ చేయాలని పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. తప్పక హాజరు ను పర్యవేక్షించాలని అన్నారు ఎక్కువ శాతంహాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో ప్రతినెల కరెక్ట్ సమయానికి అంగన్వాడి సెంటర్లో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ జరగాలని, ప్రతి సెంటర్ నందు ఆకుకూరలను వెజిటబుల్స్ ను పెంచేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు అంతేకాకుండా ప్రతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ తల్లిదండ్రులకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేయాలని, అంతేకాకుండా బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీలో బాగా తగ్గించాలని తెలియజేశారు. ప్రతినెల మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ పైన సమీక్ష సమావేశం జరుగుతుందని, సమీక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీల పీడీ, ఐసిడిఎస్ సిడిపివోలు నాగమల్లేశ్వరి, రాధిక, శ్రీమతి జయంతి, శాంతా లక్ష్మి, ధనలక్ష్మి, శాంతా లక్ష్మి ధనలక్ష్మి, కవిత, గాయత్రి తో పాటు సిడిపివోలు మరియు గీతాబాయి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, శ్రీ మహేష్ డిసిపిఓ మరియు డిసిపియు సిబ్బంది ఓఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధికి

# అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**● జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం సెప్టెంబర్ 26 : అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, విద్య శాఖ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ,విద్యుత్ శాఖ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తంబళ్లపల్లి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి అమర్నాథ్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండల స్థాయిలో తాగునీరు, సాగునీరు,ఎరువులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అధికారులు చురుకైన సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం లోపు అధికారులు తమ తమ నియోజకవర్గ స్థాయి సమస్యలపై వివరమైన నోట్స్ సిద్ధం చేసి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లకు పంపడం తప్పనిసరిగా మీ పనులలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ నోట్స్ లో షార్ట్ టర్మ్ టాస్క్,మీడియం టర్మ్ టాస్క్, లాంగ్ టర్మ్ టాస్క్ లను స్పష్టంగా విభజించి నివేదికలను ఇవ్వాలని తెలిపారు. సమస్యలు ఉత్పన్నమైన తరువాత స్పందించడం కాకుండా, ముందస్తు ప్రణాళికలతో సమస్యలు రాకముందే పరిష్కరించే దిశగా అధికారులు ప్రొయాక్టివ్ గా వ్యవహరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాల ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేయాలని, తద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో అధికారులు సమన్వయం తో పనులు చేయాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలు తరచుగా తాగు నీటి వనరుల తనిఖీ చేయాలి. ఎస్ఓపి ప్రకారం క్లోరినేషన్, శుభ్రపరిచే చర్యలు తప్పనిసరిగా చేయాలి. ప్రతి సారి ఫోటోలు, టైమ్ స్టాంప్‌తో రికార్డులు ఉండాలని ఆదేశిం చారు. పైప్‌లైన్ ఎక్కడా డ్రైనేజీ లైన్‌తో కలిసి పోకూడదని, అలాంటి చోటు ఎక్కడైనా కనిపిస్తే వాటిని వెంటనే మరమ్మ త్తులు చేసిన తర్వాత తాగునీటిని అందించాలని, అలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రజలకు ట్యాంకులు ద్వారా అం దించాలని ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని, ట్యాంకుల శుభ్రపరిచే పనులు రెగ్యులర్‌గా చేయాలి. పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోంది అని నిర్ధారించు కోవాలని, త్రాగునీటి పరీక్షలు తరచుగా నిర్వహించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన సంబంధిత మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శి లు బాధ్యత వహించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు డ్రైనేజీ పక్కన కానీ, సాగునీరు త్రాగునీరు ప్రవహించే చోట కానీ, చిన్నపిల్లలకు ప్రజలకు అందుబాటులో ఉండి వాటి వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశాలను ముందుగానే ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు గుర్తించి వాటిని ఎత్తును పెంచే విధంగా కానీ, కంచ నిర్మాణం చేసే విధంగా చూడాలని ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తంబళ్లపల్లి నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, బి కొత్తకోట మున్సిపల్ కమిషనర్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## స్వాగత ఆర్చికి భూమి పూజ

కుప్పం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: కుప్పం పట్టణం లోకి స్వాగతం పలుకుతూ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 58 లక్షల ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేయనున్న స్వర్ణ కుప్పం ఆర్చ్ కు అధికారులు నేతలు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కడపిడి వికాస్ మర్మత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్లు, సోమశేఖర్, సురేష్ మాజీ సర్పంచ్ గోపీనాథ్, రెస్కో డైరెక్టర్లు, క్లస్టర్లు, ఇంచార్జ్ కన్నన్ యూనిట్, కో యూనిట్,ఇంచార్జ్ వేణు లక్ష్మీపురం రవి,లోకేష్, మైనార్టీ నేతలు, మహిళలు మరియు తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# జీఎస్టీ తగ్గింపుతో లబ్ధిపై అవగాహన పెంచాలి

**• జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరి లబ్ధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అమరావతి లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్... సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా భూసేకరణ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వర్షపాతం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 2017 లో జీఎస్టీ అమలులోకి తీసుకొచ్చిన తర్వాత సెప్టెంబర్ 22, 2025 నుండి జీఎస్టీ స్లాబులను కేవలం రెండు స్లాబులకు తగ్గించిందని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 8 వేల కోట్ల రూపాయల ఆదాయం తగ్గుతుందని అయితే ఈ నగదు ప్రజల చేతుల్లోకి వెళు తుందన్నారు. జిఎస్టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసేలా అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాలు నిర్వహించబడుతుందని ఒక్కొక్క వారంలో వివిధ అంశాలను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు అక్టోబర్ 19న కమ్యూనిటీ దీపావళి జరుపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలకు చేరువయ్యేలా వివిధ కార్యక్రమాలను చేయాలన్నారు. ప్రధానమంత్రి కుసుం కార్యక్రమం పై సమీక్షిస్తూ జిల్లాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి భూసేకరణ లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే కొన్ని రోజులపాటు రాష్ట్రంలో వర్షపాతంపై సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ లందరూ వర్షపాతం ఎక్కువగా నమోదయ్య చోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రో యాక్టివ్ గా చర్యలు చేపట్టాలని ఉండాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయ సేకరణ పై సమీక్షిస్తూ... మహిళలపై నేరాలు జరగకుండా చూడాలని, పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, మాదకద్రవ్యాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలని, అన్న క్యాంటీన్లను సమర్ధవంతంగా నిర్వహించాలని, మునిసిపల్ సేవలు ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే లబ్ధిపై ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా మున్సిపల్ సేవలు, పోలీసు సేవలు జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# హత్యాచారం కేసులో ముద్దాయికి ఏడేళ్ల జైలు

పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: మడకశిర సర్కిల్ రోళ్ల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 27/2028 యూ /ఎస్ 376 506 ఐ పి సి వైడ్ సీరియల్ నంబర్ 07/2020 కేసులో ముద్దాయి అయినా సిద్దరాజు ఏ సిద్దయ్య తండ్రి రామప్ప రంగణపల్లి గ్రామం రోళ్ల మండలం కు 235(1) సి ఆర్ పి సి ప్రకారం ముద్దాయికి 7 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5000/- జరిమానా విధించడం జరిగిందన్నారు. కేసు వివరాలు.. ఈ యొక్క కేసును 2018 సంవత్సరంలో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ అయిన ఎం. శ్రీని వాసులు హత్యాచారం కేసుగా రిజిస్టర్‌గా చేయడం జరిగిందన్నారు. 2018 స॥లో మడకశిర ఇన్స్పెక్టర్‌గా ఉన్న బి.శుభకుమార్ మరియు కె దేవానంద్ ఈయొక్క కేసును పూర్తిగా విచారించి అనంత పురం 4: వ ఏ డి జె కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగిందన్నారు, కేసు విచారణ లో భాగంగా మడకశిర ప్రస్తుత రూరల్ సిర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా ఏ. రాజకుమార్ ఆదర్యంలో ప్రస్తుత రోళ్ళ ఎస్ ఐ.వీరాంజీ నేయులు, అప్పటి సెషన్స్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ హెచ్ సి 1687 ఎన్ . రవి మరియు లైజినింగ్ ఆఫీసర్ ఎస్ .శ్రీనివాసులు, ఏ ఎస్ ఐ 694.పిసి 866 వి ఎన్. నరసింహ మూర్తి, ఏ పి పి సుజనా రెడ్డి,వద్ద 13 మంది సాక్షులను సకాలంలో కోర్టు నందుహాజరు పరచి సాక్షు లను విచారణ చేసి ముద్దాయికి కోర్టు నందు 7 సంవత్సరాలు జైలు శి క్ష పడటంలో ముఖ్య పాత్ర వహించారు,సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి ముద్దాయికి శిక్ష పడే విధంగా చేసిన ఏపీపీలు ,పోలీస్ అధికారులు కోర్ట్ కానిస్టేబుల్ జిల్లా ఎస్పీ అభినందించారు.

---

# చోరీ కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్టు

**రూ.15,38,000 విలువచేసే చోరీ సొత్తు స్వాధీనం • సెలవులకు ఊరెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి • ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం • జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**





పెనుకొండ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: పెనుకొండ డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ నర్సింగప్పతో కలిసి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు,పెనుగొండ ప్రాంతంలోని పెనుకొండ, రోద్దం పోలీస్ స్టేషన్ పరిధిలోలని పలు ఇళ్లల్లో దొంగతనాలుకు పాల్పడడమే కాక , రైతు పొలాల వద్ద కేబుల్ వైర్ లు దొంగతనానికి పాల్పడిన కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి రూ 15,38,000 లక్షల విలువచేసే 132.870, గ్రాముల బంగారు ఆభరణాలు, 127.980 గ్రాముల వెండి , సుమారు 770 మీటర్ల కేబుల్ వైరు ఒక స్కూటీని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ వెల్లడించారు, శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ, రొద్దం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇళ్ళల్లో బంగారు, వెండి ఆభరణాలను మరియు పొలాల్లో కేబుల్ వైర్లను దొంగతనం చేసిన ముగ్గురు ముద్దాయిల అరెస్టు, వారి నుండి సుమారు రూ.15,38,000/-(పదహైదు లక్షల ముప్పయి ఎనిమిది వేలు) రూపాయలు విలువ చేసే 132.870 గ్రాముల బంగారు ఆభరణాలు, 127.980 గ్రాముల వెండి ఆభరణాలు, సుమారు 770 మీటర్ల కేబుల్ వైర్లు, దొంగతనాలకుఉపయోగించిన ఒక స్కూటీ, ఇనుప రాడ్డు, స్క్రూడ్రైవర్ సీజ్ చేశామన్నారు,

**కేసు వివరాలు...**

2024-2025 సంవత్సరాలలో పెనుకొండ టౌన్, మరువపల్లి ప్రాంతాలలో వరుసగా ఇళ్ళ దొంగతనాలు, అలాగే పెనుకొండ, రొద్దం మండలాలో వ్యవసాయ భూముల నుండి విద్యుత్ కేబుల్ వైర్ల దొంగతనాలు జరిగిన సందర్భంలో, పెనుకొండలో 124/2024, 135/2024, 45/2025, 54/2025, 88/2025, 117/2025, 125/2025గా, రొద్దంలో 69/2025గా కేసులు నమోదు చేయబడ్డాయన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెనుకొండ డిఎస్పీ యూ.నర్సింగప్ప పర్యవేక్షణలో, పెనుకొండ సీఐ. రాఘవన్, పెనుకొండ ఎస్ఐ.వెంకటేశ్వర్లు, వారి సిబ్బం దితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా 25.09.2025 వ తేదీన పెనుకొండ మండలం హైదరాబాద్-బెంగళూరు ఎన్ హెచ్. 44 రోడ్డు ప్రక్కన, పుట్టపర్తి క్రాస్ లో ఉన్న అభయ ఆంజనేయ స్వామి గుడి వద్ద ముగ్గురు ముద్దాయిలు స్కూటీపై పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయములో వారిని పట్టుకొని విచారించగా, గత 11 నెలలలో జరిగిన 6 ఇళ్ళ దొంగతనాలు మరియు 2 కేబుల్ వైర్ల దొంగతనాలలో తమ పాత్ర ఉన్నట్టు ఒప్పుకున్నారు. ప్రాపర్టీ...ముద్దాయిల వద్ద నుండి సుమారు రూ.15,38,000/- (పదహైదు లక్షల ముప్పయి ఎనిమిది వేలు) రూపాయలు విలువ చేసే 132.870 గ్రాముల బంగారు ఆభరణాలు, 127.980 గ్రాముల వెండి ఆభరణాలు, సుమారు 770 మీటర్ల కేబుల్ వైర్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక స్కూటీ, ఇనుప రాడ్డు, స్క్రూడ్రైవర్ సీజ్ చేయబడినవి. ముద్దాయిలను అరెస్టు చేసినందున తదుపరి న్యాయస్థానములో హాజరు పరుస్తామన్నారు,ఈకేసుల దర్యాప్తులో, ముద్దాయిల అరెస్టు, దొంగతనం సొత్తు రికవరీలో చాకచక్యంగా వ్యవ హరించి ఈ కేసులు చేదించడంలో కీలక పాత్ర పోషించిన పెనుకొండ సి ఐ.కే.రాఘవన్ ని, పెనుకొండ ఎస్ ఐ పి. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్ళు నాగరాజు, మారుతి, కానిస్టేబుళ్లు, ఆదినారాయణ, సుధాకర్, భూమేష్, హర్షవర్ధన్ లను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని ప్రజలు పోలీసులకు సహకరించాలని, సొంతఊరు ,ఇతర ప్రాంతా లకు సెలవుల్లో వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమా చారం ఇవ్వాలని ప్రతిఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో నున్నట్లు ఎస్పీ వెల్లడించారు. జిల్లా ఎస్పీ తోపాటు ఈ సమావేశంలో పెనుగొండ డీఎస్పీ నర్సింగప్ప, సర్కిల్ సిఐ రాఘవన్, ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**ముద్దాయిల వివరాలు**

విజయ్ కుమార్,(43)తండ్రి: హరే నాయక్, ఎల్లోటి గ్రామము, కల్లుమర్రి పంచాయతీ, మడకశిర మండలము, శ్రీ సత్య సాయి జిల్లా. నరసింహులు(35) తండ్రి హనుమంతప్ప, మరువపల్లి గ్రామము, పెనుకొండ మండలము, శ్రీ సత్య సాయి జిల్లా. బోయ నరేష్ (42) తండ్రి: లింగప్ప, ఎల్లోటి గ్రామము, కల్లుమర్రి పంచాయతీ, మడకశిర మండలము, ప్రస్తుత నివాసం: మరువపల్లి గ్రామము, పెనుకొండ మండలము, శ్రీ సత్య సాయి జిల్లా.

---

### జిల్లాలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు

# విస్తృతంగా చేస్తున్నాం

**• జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: జిల్లాలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ. శాంప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు వివరించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ జిల్లా కలెక్టర్లతో స్వచ్ఛతాహి సేవ, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై నెల రోజుల సెలబ్రేషన్స్ కార్యక్రమం, సీజనల్ కండిషన్స్, పిఎం కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్, విండ్ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్ నుండి జిల్లా కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో 6 యుఎల్బిలు ఉన్నా యని, జిల్లాలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నామ న్నారు. ఇంటింటి చెత్త సేకరణ చేయడంతో పాటు అవగాహన కూడా కల్పిస్తు న్నామని, అదేవిధంగా వార్డు సచివాలయం వారీగా చెత్త సేకరణపై సమీక్షిస్తూ కార్యక్రమా లను పక్కాగా నిర్వహిస్తున్నామని సీఎస్ కు నివేదించారు. అనంతరం ఆయా అంశాలలో తీసుకుంటున్న చర్యలను కూడా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తోపాటు ఇంచార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జి ఎస్ టి కృష్ణవేణి, డిపివో సమత, జీఎస్ డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, ల్యాండ్ సెక్షన్ సూపర్డెంట్ బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అక్రమ మద్యం తరలింపు కేసులో

# ఇరువురికి ఆరు నెలల జైలు, జరిమానా

గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: కర్ణాటక ప్రాంతం నుండి అక్రమ మద్యం తరలింపు కేసులో పెనుగొండ కోర్టులో ఇరువురికి ఆరు నెలల జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు, గోరంట్ల మండలం లోని బూగానిపల్లి గ్రామానికి చెందిన డి. గంగాధర్ తండ్రి బి. బంగప్ప మరియు గోరంట్ల మండలం గుమ్మయ్య గారిపల్లి కి చెందిన డి .కిరణ్ కుమార్ తండ్రి డి.రామాంజనేయులు అను ఇద్దరు కలిసి 20.06.2020 తేదీ ఉదయం 07 గంటల నందు ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యం ను ఏ పి 02 హెచ్ 6742 మోటార్ సైకిల్ లో 40 హైవార్డ్స్ చీర్స్ విస్కీ (90 ఎం ఎల్) కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యం ప్యాకెట్లలను తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు జే.జయా నాయక్ మరియు వారి సిబ్బంది, ముద్దాయిని పట్టుకుని, గోరంట్ల పోలీసు స్టేషన్ క్రైమ్ నెంబర్ 343/2020 యూ /ఎస్ 34 (ఏ)ఏపీ ఎక్సైజ్ యాక్ట్ అండ్ 8 (బి) (ఐ ఐ)ఆఫ్ ఏ పి ప్రొహిబిక్షన్ యాక్ట్ గా కేసు నమోదు చేసి, తదుపరి ముద్దాయిలను రిమాండుకు పంపి, పెనుకొండ కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేసినారు ,వైడ్ సిసి నెంబర్ 583/2023. తదుపరి పై కేసులో విచారణలో భాగంగా గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు బోయ శేఖర్ ఆద్వర్యంలో, గోరంట్ల పోలీసు స్టేషన్ కోర్ట్ పీసీ కే. భాస్కర్ మరియు ఎం .నారాయణ స్వామి సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా, పెనుకొండ కోర్టు ఏ పి పి శ్యామల వాదనలు వినిపించగా, ముద్దాయి చేసిన నేరము రుజువు అయినందున 26.09.2025 వతేదీన, రాజశ్రీ గౌరవనీయులైన పెనుకొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి. ఎం బొజ్జప్ప... ముద్దాయి అయిన డి. గంగాధర్ తండ్రి బి. బంగప్ప మరియు గోరంట్ల మండలం గుమ్మయిగారిపల్లి కి చెందిన డి కిరణ్ కుమార్ తండ్రి డి రామాంజనేయులు లకు 6 నెలలు జైలు శిక్ష మరియు 7025/- రూపాయలు జరిమాన విధించినట్లు గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు బోయ.శేఖర్ తెలిపారు.

# ఘనంగా లక్ష్మీనరసింహం జయంతి




గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: గుత్తి పట్టణంలో శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో చిలక మర్తి నరసింహం 158 వ జయంతి వేడుకలను ఘ నంగా నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో ముందుగా చిల క మర్తి నరసింహం చిత్ర ప టానికి సెక్రెటరీ రామ్ మోహ న్,కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ఈయన తూ ర్పుగోదావరి జిల్లాకు చెందిన కవి.నాటక కర్త,సంఘ సం స్కర్త, విద్యా వేత్త. తెలుగు సాహిత్య అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు.1909లో సా మాజికంగా వెనుకబడిన వారి విద్యాభి వృద్ధి కోసం ప్రత్యేకించి ఒక పాఠశాల ను స్థాపించారు. తన పుస్తకాల తో వచ్చిన డబ్బుతో నే తన పాఠశాలను నడిపారు.ఈ యన బ్రిటిష్ పాలనను నిర సిస్తూ ఆశువుగా రాసిన పద్యం భరత ఖండంబు చక్కని పాడియావు స్వాతం త్ర్య సమరంలో ప్రజల లో చైతన్యము కలిగింది.ఈయ నకు బిరుదులు మహాకవి కళాప్రపూర్ణ అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలి పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్మోహన్,కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణరెడ్డి, వెంకటేష్, నారాయణ శెట్టి,లక్ష్మి నారా యణ రెడ్డి,దేవదాస్,శా మ్యూల్,ఆదినారాయణ, నరసింహులు మొదలగు వారు పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# సింహ వాహనంపై యోగ నరసింహుడు..!



## ముత్యపుపందిరి వాహనంపై కాళీయమర్ధనుడి అలంకారంలో

# శ్రీ మలయప్ప





**తిరుమల-సూర్యవాస్తవం :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

**ముత్యపుపందిరి వాహనం** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.









# సాయి పల్లవికి అరుదైన గౌరవం



కళారంగంలో ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం 2021, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన కళైమామణి పురస్కారాల విజేతలను ప్రకటించింది. ఇందులో భాగంగా, 2021 సంవత్సరానికి గాను నటి సాయి పల్లవికి ఈ అవార్డు లభించింది. ఆమెతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. 2023 సంవత్సరానికి గాను ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌కు లభించింది. ఇంకా దర్శకులు ఎస్.జె. సూర్య, లింగుసామి, నటులు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి వారు కూడా ఈ జాబితాలో ఉన్నారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన వారిని గౌరవించేందుకు తమిళనాడు ప్రభుత్వం ఏటా ఈ పురస్కారాన్ని అందిస్తుంది. తమిళనాడులోని ఉన్నత పౌర పురస్కారాలలో కళైమామణి ఒకటి. ఈ అవార్డు కింద విజేతలకు మూడు సవర్ల బంగారు పతకంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. త్వరలోనే జరగనున్న ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేతుల మీదుగా విజేతలకు ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

# సంక్రాంతికి వినోదాల సందడి



కథానాయకుడు నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, రాబోయే సంక్రాంతికి ప్రేక్షకులకు వినోదాన్ని పంచనుందని చెప్పకనే చెప్పింది. బంగారు ఆభరణాల ప్రకటన స్పూఫ్‌తో ప్రారంభమైన టీజర్ ఆ తర్వాత సినిమాలోని ఉత్సాహభరితమైన దృశ్యాలను ఆవిష్కరించింది. నవీన్ అద్భుతమైన హాస్య చతురత, తెరపై ఉత్సాహంగా కనిపించిన తీరు, అలాగే నాయిక మీనాక్షిచౌదరి అందం, అభినయం, పండుగ ఉత్సాహం, రంగురంగుల సెట్లు, మాస్ అంశాలు, కామెడీ, రొమాన్స్ మేళవింపుతో ఎంతో వినోదభరితంగా రూపొందిన ఈ టీజర్ కట్టిపడేస్తోంది. సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీజర్ నిలిచిందని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నవీన్ పొలిశెట్టి రచయిత కావడం విశేషం. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ సినిమా విడుదల కానుంది.

# మా నమ్మకాన్ని నిజం చేసిన 'ఓజీ'

"'ఓజీ' కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కళ్యాణ్‌కి థ్యాంక్స్. నేను ఆయనకు వీరాభిమానిని. 'జానీ' సినిమా సమయం నుంచి ఆయన్ని కలిస్తే చాలు అనుకునే వాడిని. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. 'ఓజీ' దాదాపు మూడేళ్ళ ప్రయాణం. మొదటి రోజు నుంచి మమ్మల్ని సపోర్ట్ చేస్తూ, మా పక్కనే ఉంటూ మాకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేసిన నిర్మాతలు దానయ్యకి, కళ్యాణ్‌కి కృతజ్ఞతలు. తమన్, నవీన్ నూలి, రవి చంద్రన్ ముగ్గురూ ఈ సినిమాకి మూడు పిల్లర్లు లాంటివారు. వారి వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. ముఖ్యంగా తమన్ అందరికంటే ఎక్కువగా ఈ సినిమాని నమ్మారు' అని దర్శకుడు సుజీత్ అన్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా నటించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించిన ఈ సినిమా బుధవారం రాత్రి నుంచి ప్రత్యేక షోలతో థియేటర్లలో అడుగుపెట్టింది. మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫ్యాన్స్, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురు స్తున్న నేపథ్యంలో చిత్ర బృందం మీడి యాతో తమ సంతోషాన్ని పంచుకుంది. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ, 'విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం. మా నమ్మకం నిజమై, విజయం సాధించిన తర్వాత.. భయం, బాధ్యత పెరిగాయి. ఈ విజయంతో భవిష్యత్‌లో మరింత బాధ్యతగా పని చేస్తాం. 'ఓజీ' సినిమా మాది కాదు. ప్రజలు దీనిని ఓన్ చేసేసుకున్నారు. ఎక్కడ చూసినా 'ఓజీ' హంగామానే కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్‌కి ఉండే పవర్ అది' అని తెలిపారు.



## గోట్ ఫైట్ నేపథ్యంలో 'జాకీ'



భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా.ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ డాఎం ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. 'వినూత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా మధురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు. యువన్ కృష్ణ, రిధాన్ కృష్ణన్, అమ్ము అభిరామి, మధు సుధన్ రావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం : డాక్టర్ ప్రగభల్, నిర్మాత: ప్రేమ కృష్ణదాస్, సీ దేవదాస్, సినిమాటోగ్రఫీ: ఉదయకుమార్, సంగీతం: సక్తి బాలాజీ, ఆర్ట్ డైరెక్షన్: సి.ఉదయకుమార్, సౌండ్: రాజా కృష్ణన్, ఫైట్ మాస్టర్: జాకీ ప్రభు.



## భారత్ 'ఏ' రికార్డు విజయం

### ఆసీస్-ఏపై సిరీస్ కైవసం



**లక్నో:** కేఎల్ రాహుల్ (210 బంతుల్లో 176 నాటౌట్, 16 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ శతకం, సాయి సుదర్శన్ (100) సెంచరీతో కదం తొక్కడంతో ఆస్ట్రేలియా-ఏతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత్ -ఏ రికార్డు విజయాన్ని అందుకుంది. 413 పరుగుల ఛేదనలో.. ఓవర్‌నైట్ స్కోరు 169/2తో నాలుగో రోజు ఆట ఆరంభించిన భారత్-ఏ 91.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. సాయి సుదర్శన్ నిష్క్రమించినా.. కెప్టెన్ ధ్రువ్ జురెల్ (56), నితీశ్ రెడ్డి (16 నాటౌట్)తో కలిసి రాహుల్ గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశాడు. కాగా భారత్‌లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇది ఆరో అత్యధిక ఛేధన. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో గెలుచుకుంది. ఈనెల 30 నుంచి భారత్, ఆసీస్ - ఏ జట్ల వన్డే సిరీస్ ఆరంభం కానుంది.

### శ్రీలంకతో చివరి సూపర్-4 మ్యాచ్

# అభిషేక్ అదిరే ఆరంభం



ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో భారత బ్యాటర్ అభిషేక్ శర్మ మరోసారి అదిరే ఆరంభాన్నిచ్చాడు. శ్రీలంకతో శుక్రవారం జరిగిన చివరి సూపర్-4 మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 31బంతుల్లోనే 8ఫోర్లు, 2సిక్సర్లతో 61పరుగులతో మెరిసాడు. తిలక్ వర్మ(49నాటౌట్), సంజు శాంసన్(39) కూడా బ్యాటింగ్‌లో రాణించడంతో భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 202 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(4) నిరాశపరిచాడు. దీంతో 15పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్(12) నిరాశపరిచినా.. అభిషేక్ ధనా ధన్ బ్యాటింగ్‌తో అలరించాడు. వీరిద్దరికి తోడు సంజు, తిలక్ వర్మ కూడా చెలరేగి బ్యాటింగ్ చేశారు. దీంతో శ్రీలంకతో జరిగిన నామమాత్రపు లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు 202 పరుగుల భారీస్కోర్ చేసింది. శ్రీలంక బౌలర్లు తీక్షణ, ఛమీర, హసరంగ, శనక, అసలంకకు ఒక్కో వికెట్ దక్కాయి.

### బుమ్రా, దూబేకు విశ్రాంతి

ఆసియా కప్ ఫైనల్ చేరిన భారత జట్టు శ్రీలంకతో జరుగుతున్న నామమాత్రమైన మ్యాచ్‌లో రెండు ప్రయోగాలకు తెరలేపింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతోపాటు, ఆల్‌రౌండర్ దూబేలకు విశ్రాంతినిచ్చింది. వారి స్థానంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలను తీసుకున్నట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. గత మ్యాచ్‌లో పాక్, బంగ్లాపై పలు క్యాచ్‌లు నేలపాలు చేసిన భారత ఆటగాళ్లు ఈసారి ఫీల్డింగ్ పొరపాట్లపై దృష్టి సారించనున్నారు. ఈ ఫార్మాట్‌లో లంకపై భారత్‌దే ఆధిక్యం. ఇప్పటివరకూ ఇరుజట్లు 31సార్లు ముఖాముఖి తలపడగా.. టీమిండియా 22 మ్యాచుల్లో విజయాలను నమోదు చేసుకుంది.

## స్కోర్‌బోర్డు

**ఇండియా ఇన్నింగ్స్:**

అభిషేక్ శర్మ (సి)కమిందు మెండీస్ (బి)అసలంక 61, శుభ్‌మన్ (సి అండ్ బి)తీక్షణ 4, సూర్యకుమార్ (ఎల్‌బి)హసరంగ 12, తిలక్ వర్మ (నాటౌట్) 49, సంజు శాంసన్ (సి)అసలంక (బి)శనక 39, హార్దిక్ పాండ్యా (సి అండ్ బి)ఛమీర 2, అక్షర్ (నాటౌట్) 21, అదనం 14. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 202 పరుగులు.

**వికెట్ల పతనం**

తుషార 4-0-43-0, తీక్షణ 4-0-36-1, హసరంగ 4-0-40-1, హసరంగ 4-0-37-1, శనక 2-0-23-1, అసలంక 2-0-18-1.

**సూర్యకుమార్‌కు మ్యాచ్ ఫీజులో కోత**

టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) మందలించడంతోపాటు జరిమానా విధించింది. పాకిస్తాన్‌తో గ్రూప్ లీగ్ మ్యాచ్ సందర్భంగా రాజకీయ వ్యాఖ్యలు చేసినందుకు ఐసిసి సూర్యను మందలించడంతోపాటు మ్యాచ్ ఫీజులో 30శాతం కోత విధిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. పాక్ ఆటగాళ్లతో షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు భారత ఆటగాళ్లు నిరాకరిస్తున్నారనే విషయాన్ని ఐసిసి ప్రతినిధులకు తెలిపాడు.





## ముత్యపుపందిరి వాహనంపై

# కాళీయ మర్ధనుడి అలంకారంలో మలయప్ప

**ముత్యపు పందిరి వాహన సేవలో సాంస్కృతిక వైభవం • 10 రాష్ట్రాల నుండి 482 మంది కళాకారుల అద్భుత ప్రదర్శన**



తిరుమల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి మలయప్ప స్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

### ముత్యపుపందిరి వాహనం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి మలయప్ప స్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.









## సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్

- **జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి**
- **మాసాంతపు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి**
- **జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**





పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 26: జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిఎస్టీ పురోగతి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా జిఎస్టీ ఛాంపియన్‌గా (నోడల్ అధికారి) జాయింట్ కలెక్టర్, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు, డివిజన్ వారీగా ఆర్డీవోలు, మండల వారీగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వాణిజ్య పన్నుల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వివరించారు, మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు, రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు.లి మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించా లన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు, నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు, ఈ సందర్భంగా జిఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై జిల్లా, మండల స్థాయి అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు,వీటితోపాటు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలు, అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డుల ప్రధానం, రీ సర్వే, వ్యవసాయం, మొక్కల పెంపకం, వివిధ అంశాలలో సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు, సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు, జిల్లాఅధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )